News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :212 | ఖమ్మం | శుక్రవారం సెప్టెంబర్ 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## అటవీ అమరుల సంక్షేమ నిధికి రూ.5 కోట్లు జమ

### చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్




అడవుల రక్షణ, అటవీ సంపద అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడంలో ఫారెస్ట్ శాఖ అధికారులు విశేష కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రాణాలను సైతం కోల్పోతుంటారు. ఇలాంటి వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా సెప్టెంబరు 11 తేదీన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తుంటారు.

వివరాలు 2లో..

# శంషాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్..




- తెలంగాణకు రీజినల్ రింగ్ రైల్ ముఖ్యం
- గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా ఫ్యూచర్ సిటీ నుంచి రైల్వే లైన్
- భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రెడీ చేయాలె
- పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్?తో పోలిస్తే కొత్త లైన్?తో దూరం కూడా తగ్గుతుందని చెప్పారు. ఇవాళ కమాండ్ కంట్రోల్ సెంటర్?లో రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా

వివరాలు 2లో..

## భాగ్యనగరంలో భారీ వర్షం

- రంగారెడ్డి జిల్లా యాచారంలో 17.9,మెదక్ జిల్లా కేంద్రంలో 17.8 సెం.మీ.
- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై స్తంభించిన ట్రాఫిక్
- అప్రమత్తంగా ఉండండి: సీఎం



రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లు ఒక్కసారిగా కుండపోత వాన కురిసింది. చూస్తుండగానే రోడ్లు ఏరులై పారాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మెదక్, యాదాద్రి జిల్లాల్లో.. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లా యాచారంలో 17.9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా కేంద్రంలో 17.8, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో 17.3, మోటకొండూరులో 16.5, సిద్దిపేట జిల్లా దూల్మిట్టలో 13.6, రంగారెడ్డి జిల్లా తటి అన్నారంలో 12.3, హనుమకొండ జిల్లా ఐనవోలు 11.9 సెం.మీ., రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో 11.4 సెం.మీ., డిఫెన్స్ కాలనీలో 10.3, మొయినాబాద్‌లో 9.3 సెం.మీ. కురిసింది.

వివరాలు 2లో..

## మరోసారి ఐఏఎస్‌ల బదిలీ.. 12 జిల్లాల కలెక్టర్లు ట్రాన్స్ఫర్..




మూడు రోజుల వ్యవధి లోనే కూటమి ప్రభుత్వం 23 మంది ఐఏఎస్ లను బదిలీ చేసింది. తాజాగా, 12 జిల్లాల కలెక్టర్లు బదిలీ అయ్యారు. పార్వతీపురం మన్యం, ప్రకాశం, తూర్పు గోదావరి సహా 12 జిల్లాలకు కొత్తవారిని నియమించింది. సెప్టెంబరు 8 న జరిగిన బదిలీల్లో టీటీడీ ఈవోగా ఉన్న శ్యామలరావును జీఏడీకి పంపి, ఆయన స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్ ను నియమించింది. ఇక, రాష్ట్రంలో ఐఏఎస్ ల బదిలీల అంశాన్ని స్వయంగా సీఎం చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఐఏఎస్ అధికారులను పెద్ద సంఖ్యలో బదిలీ చేసింది. మొత్తం 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా కీర్తి చేకూరు, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా తమీమ్

వివరాలు 2లో..

## 'మీసేవ'లో నిమిషంలోనే కుల ధ్రువీకరణ


- 15 రోజుల్లో 17,500 మందికి పైగా సర్టిఫికెట్ల అందజేత
- ఏటా 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని అంచనా
- పాత సర్టిఫికెట్ నంబర్‌తో తక్షణమే కొత్త పత్రం పొందే వీలు



వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ భద్రతా ప్రోటో కాల్ పాటించడం లేదు..


- రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ తీవ్ర ఆందోళన
- భద్రతా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నారని ఆరోపణ
- ఈ విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసిన కేంద్ర బలగాలు
- రాహుల్ తీరుతో భద్రతకు పెను ముప్పు వాటిల్లుతుందని హెచ్చరిక
- జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా సమాచారం ఇవ్వడం లేదని వెల్లడి



1: విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా ప్రోటో కాల్స్ ను ఉల్లంఘించారని ఆరోపిస్తూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ కి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సిఆర్పిఎఫ్) లేఖ రాసింది. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకూ సిఆర్పిఎఫ్ లేఖ రాసింది. లేఖలో రాహుల్ గాంధీ తన భద్రతను సీరియస్‌గా తీసుకోవడం లేదని సీఆర్‌పీఎఫ్ వీవీఐపీ సెక్యూరిటీ చీఫ్ సునీల్ జూన్ ఆరోపించారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా

వివరాలు 2లో..

## మహారాష్ట్ర గవర్నర్ పదవికి సి.పి.రాధాకృష్ణన్ రాజీనామా



ముంబయి : మహారాష్ట్ర గవర్నర్ పదవికి సి.పి.రాధా కృష్ణన్ రాజీనామా చేశారు. ఇటీవల నూతన ఉప రాష్ట్రపతిగా సి.పి.రాధాకృష్ణన్ ఎన్నికవడంతో గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్రపతి భవన్ గురువారం తెలిపింది. ఉపరాష్ట్రపతిగా సి.పి.రాధాకఅష్ణన్ శు క్రవారం ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## నా వెనుక ఉన్నది మోదీ మాత్రమే..

### వాళ్ళ కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరంలేదు

- 60శాతం పదవులు కొత్తవారికి ఇవ్వాలన్నది నిర్ణయం
- ఆ ప్రకారమే బీజేపీ రాష్ట్ర కమిటీ ఏర్పడింది
- యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

తన వెనుక ఎవరూ లేరని, ఉన్నది ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమేనని బీజేపీ స్టేట్ చీఫ్? రాంచందర్ రావు తెలిపారు. ఇవాళ ఆయన రాజాసింగ్ వ్యాఖ్యలకు పరోక్షంగా మీట్ ది ప్రెస్ లో కౌంటర్ ఇచ్చారు. కొందరి కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్యాయం చేయదని, 60 % కొత్తవారికి, 40% పాతవారికి అవకాశం ఇవ్వాలని పార్టీలో నిబంధన ఉందని తెలిపారు. ఆ ప్రకారమే కమిటీ ఏర్పడిందని,

వివరాలు 2లో..




## గొర్రెల స్కాం కేసులో స్పీడ్ పెంచిన ఈడీ..

### ఏపీ గొర్రెల కాపరుల విచారణకు నోటీసులు..


గొర్రెల స్కాం కేసులో స్పీడ్ పెంచింది ఈడీ. సెప్టెంబర్ 15న విచారణకు రావాలంటూ బాధితులకు నోటీసులు జారీ చేసింది ఈడీ. గొర్రెల స్కాంలో మోసపోయారంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు

వివరాలు 2లో..



## అది పెయిడ్ క్యాంపెయిన్.. నన్నే టార్గెట్ చేశారు

### గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



- ఈ20 పెట్రోల్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్నది పెయిడ్ క్యాంపెయిన్ అన్న గడ్కరీ
- రాజకీయంగా తనను లక్ష్యంగా చేసుకునే ఈ దాడి అని వ్యాఖ్య
- ఇథనాల్ విధానంతో రైతులకు రూ. 45,000 కోట్ల మేలు జరిగిందని వెల్లడి

వివరాలు 2లో..

## నా వెనుక ఉన్నది మోదీ మాత్రమే..
## వాళ్ళ కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరంలేదు

- మొదటి పేజి తరువాయి

అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. పార్టీలో ఇంకా 600 పోస్టులు ఉన్నాయని తెలిపారు. కార్యకర్తలందరికీ న్యాయం చేస్తామని, పార్టీలో అసమానతలు లేవని అన్నారు. పనిచేసే వాళ్ళను కమిటీలో తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియాతో బ్లాక్ మార్కెట్ చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో కృత్రిమ కొరత ఏర్పడటానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. హైడ్రా కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తలాబ్ కట్టా కి వెళ్ళి హైడ్రా సర్వే చేసిందా ? అక్కడికి వెళ్లగలరా ? అని ప్రశ్నించారు. ఇండియా అలయెన్స్ లో ఐక్యత కొరవడిందని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. మోడీ, అమిత్ షా లతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఖర్గే మాట్లాడుతున్నారని, ఎమర్జెన్సీ కన్నా ప్రమాదం ఏముంటుంది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖను కాంట్రాక్టు వ్యవస్థతో నడిపించడం దురదృష్టకరమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండేండ్లు గడిచినా వ్యవస్థలేవీ సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. తెలంగాణలో పాలనకు పక్షవాతం వచ్చిందని అన్నారు.

## 'మీసేవ'లో నిమిషంలోనే కుల ధ్రువీకరణ

- మొదటి పేజి తరువాయి

ఉందని, ఇప్పటికే 17,500 మందికి పైగా లబ్ధిదారులు తక్షణమే తమ కుల ధ్రువపత్రాలను అందుకున్నారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ విధానం వల్ల ఏటా సుమారు 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన అంచనా వేశారు. ఇకపై బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు కొత్త సర్టిఫికెట్ కోసం ప్రతిసారీ అధికారుల ఆమోదం కోసం వేచి చూడాల్సిన పనిలేదు. గతంలో తీసుకున్న సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే, దాని ఆధారంగా వెంటనే కొత్త పత్రాన్ని పొందవచ్చు. ఒకవేళ పాత నంబర్ అందుబాటులో లేకపోయినా, జిల్లా, మండలం, గ్రామం, పేరు వంటి వివరాలతో శోధించి
సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించారు. అయితే, పేరు, ఇంటిపేరు వంటి మార్పులు అవసరమైతే మాత్రం జిల్లా అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. హిందూ ఎస్సీ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారి బీసీ–సీ సర్టిఫికెట్ పొందాలనుకునే వారికి మాత్రం పాత ఆమోద ప్రక్రియే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## గొర్రెల స్కాం కేసులో స్పీడ్ పెంచిన ఈడీ..

- మొదటి పేజి తరువాయి

మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది ఈడీ. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఎంటరైంది ఈడీ. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు రికార్డులు తయారుచేశారని.. కోట్లు కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు పేర్కొన్నారు.
నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## మరోసారి ఐఏఎస్‌ల బదిలీ..
## 12 జిల్లాల కలెక్టర్లు ట్రాన్స్‌ఫర్..

మొదటి పేజీ తరువాయి

అన్సారియా, ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా రాజాబాబు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ప్రభాకర్ రెడ్డి, విజయనగరం జిల్లా కలెక్టర్‌గా రామసుందర్ రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్‌గా కృతికా శుక్లా, నెల్లూరు జిల్లా కలెక్టర్ గా హిమాన్షు శుక్లా, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా నిషాంత్ కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్‌గా సిరి, అనంతపురం జిల్లా కలెక్టర్ గా ఆనంద్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా శ్యామ్ ప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్‌గా వినోద్ కుమార్ లను నియమిస్తూ గురువారం సాయంత్రం (సెప్టెంబరు 11న) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. పల్నాడు, నెల్లూరు జిల్లాల కలెక్టర్లుగా నియమితులైన కృతికా శుక్లా, హిమాన్షు శుక్లాలు భార్యాభర్తలు. గతంలో ఇరువురూ కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లుగా పనిచేశారు. గతేడాది ఎన్నికల తర్వాత వారిని ప్రభుత్వ శాఖలకు పంపారు. మళ్లీ ఇప్పుడు ఆ ఐఏఎస్ దంపతులను కలెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. మూడు రోజుల కిందటే ప్రభుత్వం 11 మంది ఐఏఎస్ లను బదిలీ చేసిన విషయం తెలిసిందే. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియమించింది. టీటీడీ ఈవోగా సింఘాల్ కు రెండోసారి అవకాశం ఇచ్చింది. టీటీడీ ఈవోగా ఉన్న శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, రహదారులు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా కృష్ణబాబును నియమించారు. ఏపీ రెవెన్యూ, ఎక్సైజ్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనా, అటవీ, పర్యావరణ శాఖ సెక్రెటరీగా కాంతిలాల్ దండే, పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు నియమితులయ్యారు. కుటుంబ సంక్షేమశాఖ సెక్రెటరీగా సౌరభ్ గౌర్, గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా అనంతరామ్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌లను నియమించారు. రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇక, గత కొద్ది రోజుల నుంచి కూటమి ప్రభుత్వం ఐఏఎస్‌ల బదిలీల పై కసరత్తు జరిపింది. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకున్నారు. ఆయనే బదిలీల స్వయంగా పర్యవేక్షించడం గమనార్హం. గతేడాది ఎన్నికల్లో కూటమి గెలిచి, అధికారం చేపట్టిన తర్వాత జులై 2024లో 62 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసింది. కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద సంఖ్యలో సివిల్ సర్వీస్ అధికారుల బదిలీ ఇదే.

## అటవీ అమరుల సంక్షేమ నిధికి రూ.5 కోట్లు జమ

మొదటి పేజీ తరువాయి

ఈ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం తాజాగా రూ. 5 కోట్ల నిధులు విడుదల చేసినట్టు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు. విధి నిర్వహణ, అడవులు, అటవీ సంపదలను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ అధికారుల కుటుంబాల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు అటవీ అమరుల సంక్షేమ నిధికి రూ.5 కోట్లు జమ చేసినట్టు ఏపీ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఆయన ఈ మేరకు స్పందించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 5 కోట్లను సంక్షేమ నిధికి జమ చేశామని చెప్పారు. ఇందుకు గానూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అడవులు, వన్యప్రాణులను రక్షించే క్రమంలో తమ ప్రాణాల ఫణంగా పెట్టినవారిని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.. అటవీ అమరుల ధైర్య సాహసాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత, వారి త్యాగం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం. అటువంటి త్యాగమూర్తులకు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. గతంలో తాము ఇచ్చిన హామీ ప్రకారం అటవీ అమరుల కుటుంబాల సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు కూటమి ప్రభుత్వం జమ చేసింది. ఈ విషయంలో సహకరించిన సీఎం నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఫారెస్ట్ అధికారుల భద్రత కోసం ఆధునిక ఆయుధాలు, రక్షణ సామాగ్రి, సమాచార సౌకర్యాలు, వాహనాలను అందజేయడంతో పాటు క్లిష్ట పరిస్థితుల్లో స్వీయరక్షణ, అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం, సవాళ్లను అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాం. అడవులు మన జాతి సంపదని, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఏటా సెప్టెంబరు 11 న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తుంటారు. రాజస్థాన్ లోని ఖేజర్లీ గ్రామంలో 1,730 సెప్టెంబరు 11 న చెట్లను రక్షించడానికి బిష్ణోయ్ సామాజిక వర్గం తమ ప్రాణాలను త్యాగం చేసింది. వీరి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా సెప్టెంబరు 11 న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుకుంటున్నాయి.

# అది పెయిడ్ క్యాంపెయిన్..
# నన్నే టార్గెట్ చేశారు

పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం (%జు%20)పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా స్పందించారు. అదంతా తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని, డబ్బులిచ్చి నడిపిస్తున్న ప్రచారం అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో పాల్గొన్న ఆయన, ఇథనాల్ మిశ్రమంపై వస్తున్న ఆందోళనలపై అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు.
"మీ ఆటోమొబైల్ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో, రాజకీయాలు కూడా అలాగే ఉంటాయి. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి డబ్బులు ముట్టాయి. అది రాజకీయంగా నన్ను దెబ్బతీయడానికే. అందులో ఎలాంటి నిజం లేదు. ప్రతి విషయం స్పష్టంగా ఉంది" అని గడ్కరీ అన్నారు. ఇథనాల్ మిశ్రమం అనేది విదేశీ ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నాయమని, ఖర్చు తక్కువని, కాలుష్య రహితమని, పూర్తిగా స్వదేశీ అని ఆయన పునరుద్ఘాటించారు. భారత్ ఏటా శిలాజ ఇంధనాల దిగుమతి కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తోందని గడ్కరీ గుర్తుచేశారు. ఆ దిగుమతులను తగ్గించి, ఆ డబ్బును దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడం మంచిది కాదా అని ఆయన ప్రశ్నించారు. "మనం మొక్కజొన్న నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. ఈ విధానం వల్ల రైతులకు రూ. 45,000 కోట్లు లాభం చేకూరింది" అని ఆయన వివరించారు. కాలుష్యం కోణంలోనూ ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుత కాలుష్య స్థాయిలు ఇలాగే కొనసాగితే ఢిల్లీ వాసుల ఆయుష్షు పదేళ్లు తగ్గిపోతుందని ఓ నివేదిక చెబుతోంది. ప్రపంచమంతా కాలుష్యాన్ని తగ్గించాలని అంగీకరిస్తోంది" అని తెలిపారు.
%జు%20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ తగ్గుతోందని, ఇంజిన్ భాగాల జీవితకాలం తగ్గిపోతోందని కొందరు వాహనదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వాదనలు అవాస్తవమని ప్రభుత్వం కొట్టిపారేసింది. వాహన మైలేజీ అనేది కేవలం ఇంధనంపైనే కాకుండా, నడిపే విధానం, టైర్లలో గాలి, ఏసీ వాడకం, సరైన నిర్వహణ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. పైగా, %జు%20 పెట్రోల్ వల్ల మెరుగైన యాక్సిలరేషన్, రైడ్ క్వాలిటీతో పాటు కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విధానాన్ని వెనక్కి తీసుకుంటే కాలుష్య నియంత్రణలో సాధించిన ప్రగతిని కోల్పోవాల్సి వస్తుందని పేర్కొంది

## అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?

మొదటి పేజీ తరువాయి

. ఇప్పటికే 6.41 లక్షల టన్నులు రైతులకు పంపిణీ చేశాం. మరో 78 వేల టన్నులు నిల్వ ఉంది. ఈ నెల 22 నాటికి అదనంగా 55 వేల టన్నులు రానుంది" అని లెక్కలతో సహా వివరించారు. కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు, మరికొన్ని చోట్ల ముందుగా వర్షాలు పడటంతో యూరియాకు తాత్కాలికంగా డిమాం డ్ పెరిగిందే తప్ప, కొరత సృష్టిం చలేదని స్పష్టం చేశారు. యూరియా సరఫరాలో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని జగన్ ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని, రైతులకిచ్చే సబ్సిడీపై ఎవరైనా అవినీతి చేస్తారా అని ప్రశ్నించారు.

**అన్నింటా విఫలమయ్యారు**

గత ఐదేళ్లలో జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నాశనమైందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. "జగన్ హయాంలో మామిడి, ఉల్లి, టమాటా ధరలు పడిపోతే కనీసం ఒక్క కాయ కూడా కొనలేదు. మేము అధికారంలోకి వచ్చాక మిర్చి నుంచి కొబ్బరి వరకు అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటున్నాం" అని తెలిపారు. వైద్య కళాశాలలకు పునాదులు వేసి వదిలేసిన జగన్, ఇప్పుడు వాటిని పీపీపీ పద్ధతిలో పూర్తి చేస్తుంటే అడ్డుకుంటానని బెదిరించడం దారుణమన్నారు. ప్రజలు 11 సీట్లతో ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా, ఆ తీర్పును గౌరవించకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రానని చెప్పడం సిగ్గుచేటన్నారు.

**అదే నిజమైన నాయకత్వం**

ఈ సందర్భంగా నేపాల్‌లో చిక్కుకు న్న తెలుగువారిని ఆదుకోవడానికి నారా లోకేశ్ చేస్తున్న కృషిని అచ్చెన్నాయుడు ప్రశంసించారు. అధికారం లేకపోయినా ఉత్తరాఖండ్ వరదల సమయంలో చంద్రబాబు సొంత ఖర్చులతో బాధితులను ఎలా ఆదుకున్నారో గుర్తుచేశారు. ప్రజల కష్టాల్లో అండగా నిలవడమే నిజమైన నాయకత్వమని, కేవలం అధికారం ఉంటేనే
పనిచేస్తాననడం సరికాదని జగన్‌కు హితవు పలికారు. సెప్టెంబర్ 18 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరు కావాలని, ఆయన చెప్పే ప్రతి అబద్ధానికి వాస్తవాలతో సమాధానం ఇస్తామని సవాల్ విసిరారు.

## తుంగభద్ర, కాటన్ బ్యారేజ్ లకు కొత్త గేట్లు..!

మొదటి పేజీ తరువాయి

పలు డ్యామ్ లకు కొత్త గేట్ల బిగింపుతో పాటు మరమ్మత్తులు కూడా చేపడతామన్నారు. సీఎం చంద్రబాబు జల వనరుల నిర్వహణ ఆలోచన విధానం సత్ఫలితాలు ఇచ్చిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గతేడాదితో పోల్చితే గ్రౌండ్ వాటర్, మేజర్, మీడియం రిజర్వాయర్ లలో నీటినిల్వలు పెరిగాయన్నారు. ఈ ఏడాది వర్షపాతం తో పోల్చితే, మైనస్ 9 శాతం రైన్ ఫాల్ తక్కువగా ఉన్నాకూడా భూగర్భజలాలు, మేజర్, మీడియం రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉన్నాయంటే, అదంతా చంద్రబాబు వాటర్ మేనేజ్మెంట్ వల్లే సాధ్యం అయిందన్నారు. ఈ సందర్భంగా తుంగ భద్ర డ్యామ్ గేట్లు మార్చమని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. 209 కోట్లతో శ్రీశైలం ప్రాజెక్టు లో పెండింగ్ పనులు చేయాలని సూచించారన్నారు. అలాగే కాటన్ బ్యారేజ్ కు కొత్త గేట్ల ఏర్పాటుకు 138 కోట్లు కేటాయించి, వచ్చే సీజన్ కు పూర్తి చేయాలని ఆదేశించారని తెలిపారు. రాయలసీమ లో కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాద కరంగా ఉంటే గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. వచ్చే సీజన్ నాటికి గోరకల్లు రిజర్వాయర్ కి మరమ్మతులు పూర్తి చేసేలా 56 కోట్లు కేటాయించారని తెలిపారు. గత ఐదేళ్లలో చేయలేని పనిని ఒక్క ఏడాది లోనే హంద్రీ నీవా పనులు పూర్తిచేసి కుప్పంకు నీరందించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. హంద్రీ నీవా ద్వారా 497 చెరువులకు నీరు అందించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. 2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు వంశధార, నాగావళి, జంఝావతి, మహేంద్ర తనయ, వంటి కీలకమైన 9 ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ కు ఉన్న అడ్డంకులను అధిగమించేలా అనుమతులు తీసుకోవాలని సీఎం సూచించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రం లో 1040 లిఫ్ట్ లు ఉంటే 613 లిఫ్ట్ లు పనిచేయడంలేదని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రిపేర్లకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో లిఫ్ట్ స్కీం లు మరుగున పడ్డాయన్నారు. ఐదేళ్ళ పాలన విధ్వంసం వైపు తీసుకెళ్లారు. ఐడీసీ నే దీనికి ఉదాహరణ అన్నారు. ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టుకుని రాష్ట్రంలో కరువు లేకుండా చేయడమే చంద్రబాబు లక్ష్యమని ఆయన తెలిపారు.

# రాహుల్ గాంధీ భద్రతా ప్రోటో
# కాల్ పాటించడం లేదు..

మొదటి పేజీ తరువాయి

విదేశాలకు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ చేసిన విదేశీ పర్యటనల గురించీ సునీల్ జూన్ లేఖలో ప్రస్తావించారు. ఇటలీ (డిసెంబర్ 30 నుంచి జనవరి 9 వరకు), వియత్నాం (మార్చి 12 నుంచి 17 వరకు), దుబాయ్ (ఏప్రిల్ 17 నుంచి 23 వరకు), ఖతార్ (జూన్ 11 నుంచి 18 వరకు), లండన్ (జూన్ 25 నుంచి జులై 6 వరకు), మలేషియా (సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు) వంటి దేశాల్లో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఆయన పర్యటించారని పేర్కొన్నారు. సిఆర్పిఎఫ్ బుక్కు లోని ప్రోటోకాల్స్ ను రాహుల్ ఉల్లంఘిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ కి అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్‌ఎల్)తో జెడ్ ం కేటగిరీ భద్రతను కల్పిస్తున్నట్లు సిఆర్పిఎఫ్ అధికారి తెలిపారు.
జెడ్ం ఏఎస్‌ఎల్ అనేది ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తులకు అందించే అత్యున్నత స్థాయి రక్షణల్లో ఒకటిగా పేర్కొన్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కమాండోలతో సహా దాదాపు 55 మంది భద్రతా సిబ్బందిని రాహుల్ గాంధీ కలిగి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఏఎస్‌ఎల్ కింద భద్రతా సిబ్బంది, స్థానిక పోలీసులు, నిఘా అధికారుల సమన్వయంతో వీఐపీలు సందర్శించే ప్రదేశాల్లో ముందస్తు నిఘా నిర్వహిస్తారని వెల్లడించారు. అయితే 2023 లో కశ్మీర్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ కి ఊహించని విధంగా భారీ జనసమూహం స్వాగతం పలికారు. అప్పుడు భద్రతా ఏర్పాట్లలో లోపాలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఆయన జనసమూహం మధ్యలో ఇరుక్కుపోయారని, దాదాపు 30 నిమిషాల పాటు కదలలేకపోయారని పార్టీ వివరించింది. తాజాగా.. డిసెంబర్ 24 న దేశ రాజధాని లోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్రలో భద్రతా ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తూ కొన్ని రోజుల క్రితం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, కాంగ్రెస్ లేఖ రాసిన విషయం తెలిసిందే. కాగా, రాహుల్ గాంధీ గురించి సీఆర్‌ఎఫ్ లేఖ రాయడం ఇదే మొదటిసారి కాదు. 2020 నుంచి 113 సార్లు భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు గతంలోనూ సీఆర్‌పీఎఫ్ ఆరోపించింది. జెడ్ం ఏఎస్‌ఎల్ అనేది ఎక్కువ ప్రమాదం పొంచి ఉన్న వ్యక్తులకు అందించే అత్యున్నత స్థాయి రక్షణల్లో ఒకటిగా చినట్లు గతంలోనూ సీఆర్‌పీఎఫ్ ఆరోపించింది.

# భాగ్యనగరంలో భారీ వర్షం

- మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా తూర్పు హైదరాబాద్‌పై వరుణుడు విరుచుకుపడ్డాడు. గంటన్నర పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి హయత్‌నగర్ చుట్టుపక్కల ప్రాంతాలు జలమయమయ్యాయి. విజయవాడ జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర మోకాలి లోతు నీరు నిలిచింది. వనస్థలిపురం నుంచి పెద్దఅంబర్‌పేట వరకు భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పాఠశాల నుంచి విద్యార్థులు ఇంటికి చేరుకునే సమయం కావడంతో బడి బస్సులు రోడ్లపైనే నిలిచిపోయాయి. ప్రధాన రహదారి నుంచి కాలనీల్లోకి వరద చేరడంతో లోతట్టు ప్రాంతంలోని ఇళ్లు నీటమునిగాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని పలు ప్రాంతాలను వరద ముంచెత్తింది

**మెదక్ పట్టణంలో ఓ దుకాణంలోకి చేరిన నీరు**

**మెదక్ జిల్లా కేంద్రం జలమయం**

మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన వాన రెండుగంటల పాటు ఏకధాటిగా కురిసింది. మెదక్–హైదరాబాద్ ప్రధాన రహదారి జలమయమైంది. రాందాస్‌చౌరస్తా, మహాత్మాగాంధీ రోడ్డు, ఆటోనగర్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. గాంధీనగర్‌లో పలు ఇళ్లలోకి నీళ్లు చేరాయి.

**అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి**

భారీ వర్ష సూచన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఆదేశించారు. 'పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. వాగులపై ఉన్న కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి వరదలు పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజలు వాటిని దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి' అని సీఎం సూచించారు.
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో రత్నాలవాగు కాజ్‌వేపై వరద పారడంతో దారి మూసివేస్తూ పెట్టిన బారికేడ్

**నేడు, రేపు భారీ వర్షాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ సూచించింది. శుక్రవారం.. ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో, శనివారం మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో భారీగా కురవచ్చు. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.

## మరణించిన కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం.!!



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి:– జిల్లా ఆత్మకూరు (యం) మండలం మొదుగుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి శంకర్ రెడ్డి, క్రిష్ణా రెడ్డి గారి తల్లి మామిడి నీలమ్మ అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని మొదుగుంట బీఆరెస్ గ్రామ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచారు అదేవిధంగా కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహాయంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మల్లెపూల ఉపేందర్, మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి, పాల సంఘం చైర్మన్ మామిడి రామిరెడ్డి, మామిడి సాంబా రెడ్డి, మామిడి అంజిరెడ్డి, మామిడి ముత్యంరెడ్డి, సోలిపురం వెంకటరెడ్డి, సోలిపురం దేవేందర్ రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, మామిడి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఐఎం అధ్యక్షుడు మొహీద్ పటేల్







**సెప్టెంబర్ 11 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**నారాయణఖేడ్ మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

పాఠశాల మరియు తరగతి గదుల్లో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులకు తరచూ సెలవులు ఇవ్వాల్సి వస్తున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సంప్రదా%శీ%గా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ తో ఫోన్లో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరించి, విద్యాశాఖ అధికారులు అవసరమైన సౌకర్యాలను కల్పించడం తో పాటు, వర్షపు నీరు పాఠశాలలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మొహీద్ పటేల్ డిమాండ్ చేశారు.

## డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ నుండి హై స్కూల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోడ్డు పనులను పరిశీలించారు...ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ యాస లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ

"గత ప్రభుత్వ కాలంలో ఈ రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయాని నాటకం ఆడుతూ పత్రికల్లో పీఆర్ స్టంట్లు పాలాభిషేకాలు చేశారు. అయితే వాస్తవానికి ఒక్క తట్ట మట్టిని కూడా వేయలేదు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు... అయితే ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక్క సంవత్సరం లోపలే తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి చొరవతో నిధులు మంజూరు చేయించి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించగలిగం... ఇది మా ప్రభుత్వ సంకల్ప బలానికి నిదర్శనం." అని వారు అన్నారు...ఈ కార్యక్రమంలో

%ూాజూ% చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, %ూాజూ% డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు వెంకన్న, రంగ స్వామి, దొంతరబోయిన భాస్కర్, ఉగ్గె నరేష్,మొలుగు ఉపేందర్, లోడి మల్లికార్జున్,చిత్తర్ల అనిల్, తవిటి రాజు,తొండల అనిల్, గడ్డం హరీష్, రాచమల్ల ప్రసాద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు...

# మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి..

- వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి.
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.
- ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ ఏచూరి.
- లిసిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్), సెప్టెంబర్ 11,** దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వేగంగా విస్తరిస్తున్న కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక చంద్రరావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని తద్వారా ఒంటెద్దు పోకడలకు పోతున్న బిజెపిని గత పార్లమెంటు ఎన్నికల్లో కొంత మేరకు నివారించ గలిగామని మచ్చ గుర్తు చేశారు. గత రెండు నెలల నుంచి పార్టీ తీసుకున్న మాసలైన్ కార్యక్రమంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళగలిగామని మాస్ లైన్ లో వచ్చిన సమస్యలపై వార్డు కమిటీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయాలు సాధించడం అభినందనీయమని మచ్చ అన్నారు.

**ప్రపంచం గర్వించదగ్గ మేధావి కామ్రేడ్ చూరి**

రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

ప్రపంచం గర్వించదగ్గ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అటువంటి మహానాయకుడిని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సీతారాం ఏచూరి తనకున్న అపారమైన అనుభవంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక కమ్యూనిస్టు దేశాలలో పర్యటించారని కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టు దేశాలకు కావలసిన సలహాలు సూచనలు సైతం ఏచూరి అందించారని గుర్తు చేశారు. సీతారామ్ ఏచురి స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించాలని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరాయంగా పోరాటాలను కొనసాగించాలని కోరారు. వీర తెలంగాణ పోరాట చరిత్రను మతోన్మాదులు వక్రీకరిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు నేటి నుండి సెప్టెంబర్ 17 వ తారీకు వరకు పార్టీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను వాడవాడల నిర్వహించాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ బండారు శరత్ బాబు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకరికంటి నాగరాజు, జీవన జ్యోతి, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీను, అజయ్ కుమార్, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు..

## సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**

రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుని ఔదార్యం...

- శ్రీ విద్యాభ్యాస పాఠశాల మరియు మదర్సాలో యాభై కిలోల బియ్యం, విద్యార్థులకు సహ పంక్తి భోజనాలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ 2 రిలే సి లో ఆపరేటర్ గా పనిచేస్తున్న షేక్ జాకిర్ హుస్సేన్ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం పీవీ కాలనీ మదర్సాలో మరియు సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో విద్యార్థులకు యాభై కిలోల బియ్యం మరియు విద్యార్థులకు సహ పంక్తి (ప్రత్యేక విందును) ఏర్పాటు చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ షేక్ జాకీర్ హుస్సేన్ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు ఏదో ఒక సందర్భంలో తమ పాఠశాలకు సహకారం అందించే జాకీర్ కి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నారుగూడెం గ్రామం ఎస్సీ కాలనీ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు ముందడుగు





**తల్లాడ సెప్టెంబర్ 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

అన్నారుగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ గత కొన్నేళ్లుగా చిన్నపాటి వర్షం పడినా నీటమునిగిపోవడం, కాలనీ గృహాలలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్నారుగూడెం గ్రామ భాజపా నాయకుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో కాలనీవాసులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ని కలసి వినతిపత్రాలు అందించారు.

కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో, గురువారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆశాలత స్వయంగా అన్నారుగూడెం ఎస్సీ కాలనీని సందర్శించారు. కాలనీవాసులు, గ్రామ పెద్దలు తమ సమస్యలను నేరుగా వివరించారు.

**ఈ సందర్భంగా డిపిఓ కీలక సూచనలు చేశారు:**

- గ్రామంలోని ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా సరిహద్దులు గుర్తించాలి
- కాలువ మొత్తానికి ఇరువైపులా సిమెంట్ లైనింగ్ కోసం అంచనా ( ఎస్టిమేట్) సిద్ధం చేయాలి
- కాలువలకు ఇరుప్రక్కలా మురుగునీరు వెళ్ళే డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి
- కాలనీలో కూడా శాశ్వత డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి







ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో తల్లాడ మండల ఎంపీడీవో సురేష్ , ఎన్ఎస్పిఏఈ ఆయేషా , మండల అధికారులు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రముఖులు ఆపతి వెంకట రామారావు, నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుమ్మలపల్లి రమేష్, ఎల్లంకి సుధాకర్,రమేష్ ఇసనపల్లి కృష్ణార్జున్, భవాని, గొడ్ల సాల్మన్,గొడ్ల నరేష్, ఇసనుపల్లి బాబు, ఇసనపల్లి పేతురు ఎస్సీ కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# కొత్తగూడెం నుండి బెల్గావి ఎక్స్ ప్రెస్ , కాజీపేట రైళ్ళను పునరుద్ధరించాలి.

- మణుగూరు నుండి తిరుపతికి, షిరిడీకి ప్రత్యేక రైలు నడపాలి.
- కాకతీయ ఎక్స్ ప్రెస్ ను కొత్తగూడెం నుండి మణుగూరు వరకు పెంచి నడపాలి.
- కొత్తగూడెం ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ కువెళ్లే దారిని రీ ఓపెన్ చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,** రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని విలేకరులకు సీనియర్ సిటిజన్స్ కు రైల్వేస్ లో ఉచిత ప్రయాణ పాసులు కల్పించాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఏవో రాజేంద్ర బాబు ను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందించిన సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి.సౌత్ సెంట్రల్ రైల్వే బి డి సి ఆర్ రోడ్ ఏవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్ర బాబును సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై.శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సాల్వతో పుష్పగుచ్చాలు అందించి సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరిస్తూ కొత్తగూడెం ప్రాంత రైల్వే సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం నుంచి బెల్గావి ఎక్స్ ప్రెస్ ను గతంలో రద్దు చేశారని ఆ రైలును తక్షణం పునరుద్ధరించాలని, అదేవిధంగా కాజీపేట నుండి కొత్తగూడెం వరకు రైలును తక్షణం పునరుద్ధరణ చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాకతీయ ఎక్స్ప్రెస్ ట్రైన్ గతంలో మణుగూరు వరకు నడిపారని దానిని ప్రస్తుతం కొత్తగూడెం వరకు మాత్రమే నడుపుతున్నారని తిరిగి మణుగూరు వరకు పెంచి నడపాలని కోరారు. డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన డబ్లింగ్ రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని తద్వారా కారేపల్లిలో రెండవ ఫ్లాట్ ఫామ్ కొత్తగూడెంలో మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ నిర్మించాలని చెప్పారు. కొత్తగూడెం కేంద్రం నుండి అటు కొవ్వూరు రైల్వే లైను ఇటు భద్రాచలం మీదగా ఛత్తీస్ గడ్ కీరండోల్ వరకు రైల్వే లైన్స్ పూర్తి చేయడం ద్వారా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని తద్వారా కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులు నత్త నడకగా నడుస్తున్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు.కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న ప్రగతి మైదాన్ రాజీవ్ పార్క్ వద్ద గతంలో రైల్వే ట్రాక్ పై ఉన్న దారిని మూసివేశారని దీనివలన మార్నింగ్ వాకర్సు పాదాచారులు, టూ వీలర్స్ మీద వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఈ దారిని ఏర్పాటు చేయాలని కోరారు.పైన తెలిపిన రైల్వే సమస్యలను ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో పాటు ఇండియన్ రైల్వే అధికారులకు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విన్నవించడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా రైల్వే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్.ఎఓ. రాజేంద్ర బాబు మాట్లాడుతూ తప్పనిసరిగా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పెంచి నడుపుతామని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేపిస్తామని, బెల్గావి కాజీపేట రైళ్ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని, కొత్తగూడెం రాజీవ్ పార్క్ వద్ద దారి ఏర్పాటుకు పరిశీలన చేసి వాకర్స్ పాదాచారులు, టూ వీలర్స్ వెళ్లే విధంగా దారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## రాంపూర్ ఊర చెరువుకు పూజ నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**సెప్టెంబర్ 11 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం రాంపూర్ గ్రామంలో ఈ ఏడాది ఆగస్టు నెలలో కురిసిన వర్షాలకు కొంత నష్టం వాటిల్లిన, రైతులకు మాత్రం సంతోషకారణమైన పరిణయం వర్షాకాలం మొదలైనప్పటి జూన్ జూలై ఆగస్టు 20 వరకు వర్షాలు లేకపోవడంతో రైతులు కాలం కాదు అనే అపోహలలో ఉన్నప్పటికీ దేవుడు ఉన్నాడని తెలియజేస్తూ ఆగస్టు చివరి వారంలో సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన వర్షాలకు డ్యాములు మరియు చెరువులు కుంటలు నిండి కళకళలాడుతున్న సందర్భంగా, రాంపూర్ ఊర చెరువుకు పూజలు నిర్వహించి నీటిలో పసుపు కుంకుమ పూలను వదిలిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కొరిసిన వర్షాలు గత 30 సంవత్సరాల వెనుక పడినవి అంటే, మళ్ళీ ఈ సంవత్సరం లోనే వర్షాలు పడ్డవి, ఇలాంటి వర్షాలు మా చిన్నతనంలో చూసామంటే మళ్ళీ ఇప్పుడే చూశాను వర్షాలు సమృద్ధిగా పడినందుకు మా గ్రామంలో ఉన్న ఉర చెరువుకు పూజ నిర్వహించినము,వర్షాలు సమృద్ధిగా పడినందుకు రాష్ట్ర మంత రైతులకు యాసంగి పంట పండేందుకు పుష్కలంగా నీళ్లు ఉండడంతో యాసంగి వంటలు సమృద్ధిగా పండుతాయి, అని ఊర చెరువుకు పూజ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,

కాశ బోయిన భాస్కర్, బిస్కి సాయికుమార్, ప్రశాంత్, స్వామి, చంద్రం, బిక్షపతి, పాల్గొన్నారు,

## తల్లితండ్రుల ఆశయాలు నెరవేర్చడమే లక్ష్యంగా పెట్టుకోండి

- మహిళా పాలిటెక్నిక్ కళాశాల యందు అవగాహన సదస్సులో ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ చైర్మన్ మాదేశ్.



**పలమనేరు, సెప్టెంబర్ 11, సి కె న్యూస్:** పలమనేరు పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల నందు గురువారం మధ్యాహ్నం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఆధ్వర్యంలో, విలువలతో కూడిన అవగాహన సదస్సును, మాదేశ్ బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాదేశ్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు ఎంతో కష్టపడి తమ ఆశయాలకు అనుగుణంగా చదువుకోవాలని, పిల్లలను తల్లిదండ్రులు చదువు కోసం దూరప్రాంతాలని చూడకుండా పంపించి చదువుకోడానికి కృషి చేస్తున్నారని, చదువుకోవాల్సిన వయసులో ప్రేమ పేరుతో ఆకర్షణలో పడకుండా...తల్లితండ్రుల ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని ఆయన విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. తల్లితండ్రుల ప్రేమను ఆయన విద్యార్థినిలకు వివరించారు. ఉన్నతమైన విద్యను అభ్యసించి, ప్రతి ఒక్కరూ...ఉన్నతమైన శిఖరాలను ఆదిరోహించాలని, ఆయన ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ చైర్మన్ మాదేశ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ పగడాల మధుమోహన్, నేషనల్ కోఆర్డినేటర్ శివశంకర్, డిస్ట్రిక్ట్ ఉమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు సల్మా, అన్సర్ భాష, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక %డ% విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు

మల్లు భట్టి విక్రమార్క

సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన గొర్రెముచ్చు నవీన్ కు 36,000/వేల- రూపాయల పగిళ్లపల్లి ఉప్పలయ్య 22,500 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును లబ్ధిదారుల్లు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు కాంగ్రెస్ గ్రామ నాయకులు చెవుల తిరుపతిరావు సిపిఐ గ్రామ నాయకులు షేక్ దస్తగిరి మట్టా రవి సీతారాములు వెంకటరరావు అన్నపురెడ్డి పుల్లయ్య గురవయ్య మట్టా వీధిబాబు ఉపేందర్ తదితరులు ఉన్నారు

## డబ్ల్యు పి ఎస్, జిఏ ఆధ్వర్యంలో 12 నుండి 14 వరకు జరిగే డిపార్ట్మెంటల్ పోటీలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**కొత్తగూడెం ఏరియా డబ్ల్యుపిఎస్ %డ% జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సెప్టెంబర్ 12 నుండి 14 సెప్టెంబర్ వరకు జరిగే వివిధ డెపార్ట్మెంటల్ పోటీల వివరములను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.బాస్కెట్ బాల్ క్రీడా 2025 సెప్టెంబర్ 12ఉదయం 10.00 గంటలకు, సిఈఆర్ క్లబ్, కొత్తగూడెం నందు లాన్ టెన్నిస్ క్రీడా 2025 సెప్టెంబర్ 13 ఉదయం 10.00గంటలకు, లాన్ టెన్నిస్ కోర్ట్, గౌతంపూర్ నందుబాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలు -2025 సెప్టెంబర్ 14, ఉదయం 09.00గంటలకు, ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం నందు నిర్వహించడం జరుగుతుంది.పై తెలిపిన క్రీడలలో పాల్గొనదలచి ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అలాగే సంబంధిత జనరల్ కెప్టెన్ ని సంప్రదించుకొని క్రీడలలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు. క్రీడా కారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పాల్గొని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ



చూపాలని,అలాగే ఉద్యోగులు ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించుకోకుండా పాల్గొనాలని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రత్యేక పిలుపునిచ్చారు.

## ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాద్యతగా కాపాడుకోవాలి...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి
- అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 11:** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.

అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ%-% వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.

అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు.

అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

- సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం.
- సాయుధ పోరాట స్పూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి.
- పోరాట యోధుల త్యాంగం చిరస్థాయిగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో ప్రారంభమైన పోరాట వారోత్సవాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**

సుజాతనగర్/కొత్తగూడెం : నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్పూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం, నాయకులగూడెం లో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని, పేద రైతుల భూదాస్య నిర్మూలన, జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను, స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, పాఠ్యముషాల్లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధాని కి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు. మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, కె రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, అజిత్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు యూసుఫ్, బోయిన విజయవకుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, శ్రీను, రమేష్, నరేష్, మెదిని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:** సీన్ రేజి చార్జీలుతో ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారులు
ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే గేట్ మరియు సిసి కెమెరాలు ఏర్పాటుచేసి ముదిగొండ మండలం గంగాపురం, చింతకాని మండలం చిన్నమండవ శివారు ప్రాంతంలో పట్టా భూమి అని చెబుతూ అక్రమ వసూలు చేస్తున్న పట్టా పాస్ బుక్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు చేశారు.... ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్ లు 200 రూపాయలకి మంజూరు చేస్తుంటే ఇదే అదునుగా భావించి ఒక్కొక్క ట్రాక్టర్ కి ?1000 వసూలు చేస్తున్నారు , ఇలా ప్రతిరోజు మూడు లక్షల ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నరు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీన్ రేజి చార్జిలు వసూలు చేయడం వలన అధిక భారం పేదవాళ్లుకి భారం పడుతుంది.. ఈ ఇసుక అక్రమ వసూలు ఆపాలని, పంట పొలానికి కాకుండా మున్నేరులో ఇచ్చినటువంటి పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, గుండ్ల రాంబాబు, చాట్ల రాజేష్, బోనకల్ మండలం ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు అశోక్ మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు..

# నాగులవంచలో గ్రామసభ .



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య:** మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి చర్చించారు.గ్రామంలో బ్లీచింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరగా గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా బ్లీచింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుపై గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి .చిరంజీవి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ ,డివిజన్ సిపిఎం కమిటీ సభ్యులు ఆలస్యం రవి ,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు,
యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్,సిపిఎం నాయకులు కందరబోయిన కొండలరావు,ఐకేపీ సీసీ భాస్కర్,విఓఏ లు గురిజాల.విక్టోరియా,హెప్సిబా, మందశిరీష,అంగన్వాడీ టీచర్ పడిశాలసుజాత,
గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు,కంభం పద్మ,భహాటం.ఫణిరాజు, కందిమళ్ళబుచ్చిబాబు, మందరాజ్కుమార్, తురకవెంకటేష్,పడిశాలగోపి, ఓర్సుపుష్ప,బాషా సాహెబ్, పడిశాలయశోదతదితరులు పాల్గొన్నారు.

# చిన్నమండవలో సక్రమ చాటున అక్రమ ఇసుక రవాణా...



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య**
కొందరు అధికారుల కన్నుసన్నలలోనే ఈ అక్రమాలు జరుగుతున్నట్లు మండలంలో బలంగా ఆరోపణలు...
మండలంలో అడ్డగోలుగా ఇసుక అక్రమాలు జరుగుతున్న కంటికి కనిపించని అధికారులు..
కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్న స్పందించని అధికారులు..
ఇందిరమ్మ ఇండ్ల పేరుతో యద్దేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా...
సంవత్సరాలుగా పాస్ బుక్ పేరుతో వ్యక్తిగత టాక్స్ ను వసూలు చేస్తున్నది ఎవరు...!
ప్రతి ట్రాక్టర్ నుండి ప్రభుత్వంతో సంబంధం లేకుండా వ్యక్తిగత టాక్స్ వసూలు చేస్తూ లక్షల పోగేసుకుంటున్న అధికారులు మౌనానికి కారణం...
టాక్స్ కడితేనే ఇసుక ట్రాక్టర్ కదులుతుంది లేదంటే కదలేదే లేదు...
నేటికి ప్రభుత్వ కూపన్లతో ఇసుక తరలించేందుకు ప్రత్యేక మార్గం (రహదారి) ఏర్పాటు చేయకపోవడం బాధాకరం..
చిన్న మండవలో ఎటుచూసి ఇసుక అక్రమాలే..అయిన అటువైపు కన్నెత్తి చూడని అధికారులు..
ఇప్పటికైనా స్థానిక అధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుకను అరికట్టాలని కొరుతున్న మండల ప్రజలు...

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జిపి బిల్డింగ్స్ పూర్తి
- సాచురేషన్ పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన
- జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 11:** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు
వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు.
జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు.
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌళిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.
రఘునాథపాలెం మండలంలో మంజూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.
ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.
పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు.
50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
80 శాతం పూర్తయిన అభివృద్ది పనులపై దృష్టి పెట్టి త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు.
ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు.
ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు.
ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హాస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, డిడబ్ల్యుఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇ లు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మునిసిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల టోల్ ఫ్రీ కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ప్రారంభం




**పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు**

**సి కె న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగా దరఖాస్తుదారులు, లబ్ధిదారుల అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయడం కోసం, వారికి కావాల్సిన సమాచారాన్ని ఇవ్వడం కోసం హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ తో కలిసి టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ను, హెల్ప్ డెస్క్ ను ప్రారంభించడం జరిగింది.
కాల్ సెంటర్ ఫోన్ నెం. 1800 599 5991ను ఆవిష్కరించిన తర్వాత నేనే స్వయంగా కొన్ని కాల్స్ రిసీవ్ చేసుకొని వారితో మాట్లాడాను. వారికి కావాల్సిన సమాచారాన్ని ఇచ్చాను. వరంగల్ జిల్లా ఖిల్లా ఘన్ పూర్ నుంచి ఫోన్ చేసిన ఓ వ్యక్తి తన ఇల్లు బేస్ మెంట్ వరకు పూర్తయిందని, బిల్లు ఎప్పుడు వస్తుందని అడిగాడు. అతని ఆధార్ నెంబర్ అడిగి తెలుసుకొని విచారణ చేయగా అతని ఫైల్ ఈ ఈ దగ్గర ఉంది సోమవారం బిల్లు వస్తుందని చెప్పాను. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు అతను ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశాడు
మరొకరు హైదరాబాద్ నుంచి ఫోన్ చేసి.. వెరిఫికేషన్ కూడా పూర్తయ్యిందని, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడిస్తారని అడిగారు. హైదరాబాద్ లో నివాస స్థలాల కొరత కారణంగా కొంత ఆలస్యమవుతుంది.. త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం కనుగొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కాల్ సెంటర్ ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుంది. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించడంతో పాటు, వాటిని పరిష్కరించడంలో చొరవ చూపడానికి ఈ కాల్ సెంటర్ ను వినియోగించుకోవచ్చు. లబ్ధిదారుల ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఆధారంగా వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారు. నిర్ణీత గడువులోగా బిల్లులు జమ కాకపోవడం, ఎక్కడైనా ఎవరైనా సిబ్బంది ఫోటోలను అప్ లోడ్ చేయడంలో ఆలస్యం చేయడం, ఇతర సాంకేతిక సమస్యలు, అవినీతి ఆరోపణలు తదితర అంశాలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టడమే గాకుండా లబ్ధిదారులకు కూడా ఆ వివరాలను తెలియచేస్తారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ, పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. కృత్రిమ మేధ ( ఎఐ) ను కూడా విరివిగా వాడుతున్నాం. ఈ కాల్ సెంటర్ ద్వారా లబ్ధిదారులకు మరింత చేరువ కానున్నాము.
అవినీతికి ఎటువంటి ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం 5 లక్షల రూపాయల సబ్సిడీతో పేదల ఇండ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోంది. గూడు లేని పేదలకు ఇండ్లు ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

# వనపర్తి ఎమ్మెల్యే పేరుతో ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్...

- ఫేక్ ఐడితో సైబర్ నేరగాళ్ల మోసం...
- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి...
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు సెప్టెంబర్11 (సి కే న్యూస్)** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధులు, పబ్లిక్ సర్వెంట్లను కూడా వదలడం లేదు. పబ్లిక్ సర్వెంట్లు,సైబర్ నేరగాళ్లు ప్రజాప్రతినిధుల పేర్లతో అమాయలకు టోకరా వేస్తున్నారు. తాజాగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేరిట ఫేక్ ఫేస్‌బుక్ ఐడీ క్రియేట్ చేశారు కేటుగాళ్లు. ఆ ఎఫ్‌బీ డీపీగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫోటోను పెట్టారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి చేరడంతో ఆయన అలర్ట్ అయ్యారు. తన అనుచరులందరినీ అప్రమత్తం చేశారు. “నా పేరు మీద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొత్త ఫేస్ బుక్ ఐడీ క్రీట్ చేశారు. ఈ ఫేస్ బుక్ డీపీగా నా ఫోటో పెట్టారు.నేను దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తాను. నా పేరుతో కొత్తగా క్రియేట్ చేసిన ఫేస్ బుక్ ఐడీ నాది కాదు.




ప్రజలు ఎవరూ మోసపోవద్దు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి.” అని ఎమ్మెల్యే క్లారిటీ ఇవ్వడంతో పాటు ప్రజలను అలర్ట్ చేశారు.

# గ్రామ పాలనాధికారులకు నియామక పత్రాలు అందజేత



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల (సెప్టెంబర్ 11):** రెవెన్యూ శాఖలో ఎంపికైన గ్రామ పాలనాధికారులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నియామక పత్రాలను అందజేశారు.
గురువారం ఐడిఓసి కలెక్టర్ చాంబర్ నందు గ్రామ పాలనాధికారుల నియామక పత్రాలు కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీవోల నియామకాలను చేపట్టినట్లు తెలిపారు.భూ సంబంధిత విధి నిర్వహణలో పారదర్శకతతో, నిబద్ధతతో న్యాయబద్ధంగా పని చేయాలని గ్రామ పరిపాలన అధికారులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, సర్వే నంబర్లు, చెరువులు, కుంటలు, శిఖం భూములు, ఎఫ్టీఎల్,బఫర్ జోన్ల పర్యవేక్షణ.. తదితర ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలన్నీ సమర్థవంతంగా పర్యవేక్షించాలన్నారు. గ్రామీణస్థాయిలో అన్ని ధ్రువీకరణపత్రాల విచారణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ఎంపికలో నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా వ్యవహరించడమే కాక, గ్రామస్థాయిలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయకర్తలుగా కూడా జీపీవోలు పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఎ.ఓ. భూపాల్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ను శుభ్రపరిచిన పారిశుద్ధ్య కార్మికులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య**



మండల పరిధిలోని నాగులవంచ బస్టాండ్ ని గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు బస్టాండ్ పైన ఉన్న చెత్తాచెదారాన్ని యుద్ధ ప్రాతిపదికన తొలగించినారు. నాలుగైదు గ్రామాల ప్రజలకు, నిత్యం వందలాదిమంది బస్సు ప్రయాణికులకు ఉపయోగపడే బస్టాండ్ పై చెత్తాచెదారం ఉన్న విషయాన్ని ,చెత్త చెదారం వలన బస్టాండ్ పై కప్పు చెమ్మగిల్లుతున్న విషయాన్నిం గ్రామ కార్యదర్శికి గ్రామస్తులు తెలియజేయగా, వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో చెత్తాచెదారాన్ని తొలగించినారు .కార్యక్రమంలో
గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు,కంభంపద్మ,భహాటంఫణిరాజు, కందిమళ్ళబుచ్చిబాబు, మందరాజ్కుమార్, తురకవెంకటేష్,పడిశాలగోపి, ఓర్సుపుష్ప,బాషా సాహెబ్, పడిశాలయశోద తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/- లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

- కాంగ్రెస్ సర్కార్ ఆశ వర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలి
- యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మీ




**సి కె న్యూస్ ప్రతినిధి:** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని ఆశ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని ఆలోపు మిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఖమ్మం జిల్లా ఏడవ మహాసభ జిల్లా అధ్యక్షురాలు జె.మంగమ్మ అధ్యక్షతన మంచి కంటి భవనం ఖమ్మంలో జరిగింది .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/- లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు మరియు జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని హామీలను అమలు చేయమంటే ఇచ్చిన మాటలు హామీలను మర్చి బడ్జెట్ లేదని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాల కడుపు నింపే విధంగా పారితోషికాల కాకుండా ఫిక్స్ వేతనాలు నిర్ణయించి కనీస వేతనం 18000 మరియు ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని లేనియెడల ఆశాలు అసెంబ్లీని ముట్టడించడానికి సిద్ధమవుతారని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు పి.రమ్య, పి.మోహన్ రావు,విఠల్,చంద్రశేఖర్, శీలం నర్సింహారావు, జిల్లాఉపేందర్ ,జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, బషీరుద్దిన్,వీరన్న, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.మంగమ్మ,బి.అమల నాయకులు రమణ,సమాదానం,నాగమణి,కమల,రాణి,సరోజిని, జ్యోతి,సాహిబీ తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు న్యాయవాది కార్యాలయం ప్రారంభం.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 11.**

వలిగొండ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ చౌరస్తాలో వలిగొండలో. సియన్.రెడ్డి..కంప్లెక్సలో. హైకోర్టు. అడ్వకేట్. బాలరాజు. .ఆఫీసు. ఎన్నగ్రేషన్స్. కార్యక్రమానికి. ముఖ్య. అతిథిగా. రాష్ట్ర నాయకులు సియన్.రెడ్డి. పాల్గొని ప్రారంభించినారు.

బాధితులు న్యాయం కోసం ఆఫీసు ను సంప్రదించవలసిందిగా హైకోర్టు అడ్వకేట్ బాలరాజు మీడియా ద్వారా తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# మేకల కాపరి పై చిరుత దాడి





**సెప్టెంబర్ 11 (సీ కే న్యూస్) చేగుంట:** మేకలు కాపరి పై చిరుత పులి దాడి వివరాల ప్రకారం, చేగుంట మండలం కరీంనగర్ గ్రామనికి చెందిన మేకల కాపరి పట్నం రాజు, గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో రోజు లాగా మేకలను మేపడానికి వెళ్ళాడు రాజు, ఒకసారిగా మేకలు అరుస్తుండడంతో గమనించిన రాజు చిరుత పులి మేకల మందిపై దాడి చేస్తుండగా కాపరి కేకలు వేయగా తోటి కాపరులు అకడికి చేరుకొని రాళ్లతో చిరుతపై దాడి చేస్తుండగా చిరుత పారిపోయినట్లు కాపర్లు తెలిపారు, చిరుతు వెళ్లిపోయిందని గమనించిన తోటి మేకల కాపరులు,వారి మేకల మంద వద్దకు వారు వెళ్లగా, గాయపడిన మేకను రాజు తీసుకుని వస్తుండగా ఒకసారిగా వెనుక నుంచి రాజు పై చిరుత దాడి చేయగా రాజు కిందపడడంతో, రాజుకు స్వల్ప గాయాలు అయ్యాయి, మల్లి రాజు కేకలు వేయగా అక్కడి నుండి చిరుత పారిపోయినట్లు మేకల కాపరులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు విచారణ చేపట్టారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా మరియు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**

యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. పాల్వంచ (నవ భారత్) కె ఎస్ ఎం ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు, జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికి అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు,సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా విద్యార్దినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు మరియు పాల్వంచ ఎస్సై సుమన్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# భద్రాచలం దేవస్థానంలో ప్రమోషన్ కోసం లంచం ప్రయత్నం..



**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అవినీతి వ్యవహారం.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ప్రతినిధి,సెప్టెంబర్ 11,**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఒక అధికారి పదోన్నతి కోసం లంచం ఇవ్వాలని చేసిన ప్రయత్నం వివాదానికి దారితీసింది. మూడు నెలల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం సంచలనంగా మారింది.

**ఘటన ఎలా వెలుగులోకి వచ్చింది ?**

సమాచారం ప్రకారం, భద్రాచలం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి, ప్రమోషన్ కోసం దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగిని లంచం ఇవ్వడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఫోన్‌పే ద్వారా కొంత మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఉద్యోగి లంచాన్ని తిరస్కరించడమే కాకుండా తిరిగి డబ్బును వెనక్కి పంపించి వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు.

**పదోన్నతి కోసం లంచం వేరవేసిన అధికారికి ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రమేల...?**

వేసిన వ్యవహారంలో అధికారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ అయిన తర్వాత నాలుగు రోజులు గడవక ముందే ఆ అధికారికి ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం ఇచ్చి సన్మానించడం వెనుక మాజీ ఈవో మనసులో ఉన్న మర్మమేమిటో తెలియక దేవస్థానం ఉద్యోగులే అవాక్కు అవటం కొసమెరుపు..

**అధికారుల ప్రతిస్పందన**

ఫిర్యాదు అందుకున్న దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, సంబంధిత అధికారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అప్పటికే ఆదేశాలు జారీ చేశారు. కానీ అప్పటి దేవస్థానం ఈవో విచారణను ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం భద్రాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న దామోదర్ రావు ఈ సంఘటన పై స్పందిస్తూ – " విచారణకు సంబంధించి ఇప్పటికే చర్యలు ప్రారంభించాం. నిజంగా లంచం వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్లు రుజువైతే సంబంధిత ఉద్యోగిపై కఠినమైన శాఖపరమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

**ప్రతిపక్షం విమర్శలు**

ఈ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. "ప్రజల భక్తి, నమ్మకాలకో కేంద్రంగా నిలిచిన భద్రాచలం దేవస్థానంలో అవినీతి ముసుగు పడటం విచారకరం. మూడు నెలలుగా ఈ ఫిర్యాదు పై చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి" అని స్థానిక నేతలు విమర్శించారు.

**భక్తుల ఆవేదన**

ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "దేవాలయంలో విధులు నిర్వహించే అధికారులే లంచం కోసం ప్రయత్నిస్తే దేవుని ఆలయ పవిత్రత ఎలా కాపాడబడుతుంది?" అని ప్రశ్నిస్తున్నారు. మూడు నెలల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా బయటపడడం, విచారణలో నిర్లక్ష్యం చోటు చేసుకోవడం భక్తుల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పుడు కొత్త ఈవో ఆధ్వర్యంలో విచారణ జరగనుండటంతో నిజానిజాలు వెలుగులోకి వస్తాయా? సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటారా? అన్నది చూడాలి.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాద్యతగా కాపాడుకోవాలి...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి
- అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, (సీ కే న్యూస్) .** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ%-% వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హెూదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## బీపీ లెక్క పక్కాగా..

డబ్బులు లెక్క చూసుకుంటాం. జమ, ఖర్చులను పరిశీలిస్తుంటాం. ఎక్కడైనా లెక్క తప్పుతుంటే సరిచేసుకోవటానికి ప్రయత్నిస్తాం. ఇవి సరే.. అధిక రక్తపోటు (హైబీపీ) లెక్కలను ఎప్పుడైనా చూసుకుంటున్నారా? రక్తపోటు మితిమీరితే దుష్ప్రభావాలకు దారితీస్తుంది మరి. అందుకే బీపీ లెక్కలను అదుపు తప్పకుండా చూసుకోవాలని, సరిచేసుకోవటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్త మార్గదర్శకాలు దిశా నిర్దేశం చేస్తున్నాయి. అధిక రక్తపోటు చడీచప్పుడు లేకుండా శరీరాన్ని దెబ్బతీస్తుంది. నియంత్రణలో లేకపోతే గుండెపోటు, పక్షవాతం, గుండె వైఫల్యం, కిడ్నీ జబ్బులు, విషయ గ్రహణ సామర్థ్యం క్షీణించటం, మతిమరుపు వంటి సమస్యలెన్నో చుట్టుముడతాయి. అందువల్ల దీన్ని తేలికగా తీసుకోవటానికి లేదు. ఉప్పు తగ్గించటం, వ్యాయామం చేయటం, బరువు అదుపులో ఉంచుకోవటం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవటం వంటి జాగ్రత్తలు తప్పనిసరి. అవసరమైతే వీలైనంత త్వరగా మందులు ఆరంభించటం మంచిదని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కొత్త మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. తాజా శాస్త్రీయ రుజువుల ఆధారంగా రూపొందించిన వీటిల్లోని కీలకాశాలేంటో ఓసారి చూద్దాం.

**కొలతలు అవే**

**అధిక రక్తపోటు కొలతలు ఏమీ మారలేదు. 2017 నాటి మార్గదర్శకాలే ఇప్పుడూ కొనసాగించారు.**

నార్మల్- 120/80 కన్నా తక్కువ
అధికం- 120/80 నుంచి 129/80
ఒకటో దశ అధిక రక్తపోటు- 130/80 నుంచి 139/89
రెండో దశ అధిక రక్తపోటు- 140/90, అంతకన్నా ఎక్కువ

**మందులు మాత్రం కచ్చితంగా..**

ప్రస్తుతం రక్తనాళాల్లో పూడికలు, పక్షవాత లక్షణాలు, మధుమేహం, కిడ్నీజబ్బులు, ఊబకాయం వంటి ముప్పు కారకాలుండి.. వచ్చే పదేళ్లలో గుండెజబ్బు వచ్చే అవకాశం 10% కన్నా ఎక్కువగా ఉన్నవారికి రక్తపోటు 130/80 కన్నా మించితే డాక్టర్లు మందులు మొదలెడుతున్నారు. మిగతావారికి రక్తపోటు అదేపనిగా 140/90 కన్నా ఎక్కువుంటే మందులిస్తున్నారు. 130/80 నుంచి 140/90 మధ్యలో ఉన్నవారికి జీవనశైలి మార్పులే సూచిస్తున్నారు. అయితే వీరి విషయంలో మరింత శ్రద్ధ అవసరమని.. జీవనశైలి మార్పులతో 3-6 నెలల్లో ఎలాంటి ఫలితమూ కనిపించకపోతే మందులు మొదలెట్టాలని కొత్త మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. వచ్చే పదేళ్లలో గుండెజబ్బు ముప్పు అంచనా 7.5%, అంతకన్నా ఎక్కువున్నా.. మధుమేహం వంటి గుండెజబ్బు ముప్పు కారకాలున్నా దీన్ని కచ్చితంగా పాటించాలని చెబుతున్నాయి. ఇప్పటివరకూ 140/90 దాటినవారికి ఒక మందుతో మొదలెట్టి, రక్తపోటు తగ్గకపోతే మోతాదు పెంచుతున్నారు. అప్పటికీ ఫలితం లేకపోతే రెండో మందు జత చేస్తున్నారు. వీరికి మొదట్నుంచే రెండు మందులను ఆరంభించాలని కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి. వీటిని విడివిడిగానైనా, కాంబినేషన్ మాత్రగానైనా ఇవ్వచ్చు. దీంతో త్వరగా రక్తపోటు అదుపులోకి వస్తున్నట్టు ప్రయోగ పరీక్షలు సూచిస్తుండటం గమనార్హం. గర్భిణుల విషయంలోనూ రక్తపోటు 140/80, అంతకన్నా ఎక్కువగా ఉంటే చికిత్స ఆరంభించటమే మంచిది. వీరిలో రక్తపోటును కచ్చితంగా అదుపులో ఉండేలా చూసుకుంటే గుర్రపువాతం, గర్భవాతం, పక్షవాతం, కిడ్నీజబ్బులు, నెలలు నిండకముందే కాన్పు కావటం వంటి తీవ్ర దుష్ప్రభావాలు తగ్గుముఖం పడుతున్నట్టు అధ్యయనాలు సూచిస్తున్నాయి. కాన్పు తర్వాతా అధిక రక్తపోటు కొనసాగే అవకాశం ఉండటం వల్ల పర్యవేక్షించటం, సరైన సమయంలో చికిత్స చేయటమూ ముఖ్యమే. వీరు కనీసం ఏడాదికి ఒకసారైనా రక్తపోటు పరీక్ష చేయించుకోవాలి.

రక్తపోటు 180/120 ఉన్నట్టయితే (గర్భిణులు మినహా) చాలా తీవ్రమైన సమస్యగా పరిగణించాలి. మరింత కచ్చితంగా చికిత్స చేయాలి.

**ఇంటి పరీక్షలకూ ప్రాధాన్యం**

ఆసుపత్రిలో రక్తపోటు పరీక్ష చేస్తే కొన్నిసార్లు ఎక్కువగా తేలొచ్చు. అక్కడి వాతావరణం, వేచి ఉండటం, డాక్టర్‌ను చూడగానే ఆందోళనకు గురికావటం వంటివి దీనికి కారణమవుతుంటాయి. ఇంట్లో బాగా విశ్రాంతిగా ఉన్నప్పుడు పరీక్షించుకుంటే రక్తపోటు కచ్చితంగా తెలుస్తుంది. అందుకే ఇంటి పరీక్షకు ప్రాధాన్యం ఇవ్వాలని కొత్త మార్గదర్శకాలు చెబుతున్నాయి. కాకపోతే నాణ్యమైన బీపీ కొలత పరికరాలు వాడటం, సరైన పద్ధతిలో పరీక్షించుకోవటం ముఖ్యం. డాక్టర్లు, నర్సుల వద్ద నేర్చుకొని దీన్ని పాటిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

రక్తపోటును కొలవటానికి ఇప్పుడు స్మార్ట్‌వాచ్‌ల వంటి పరికరాలున్నాయి. అయితే ఇవి అంత కచ్చితమైనవి, విశ్వసనీయమైనవి కావు. కాబట్టి పట్టీతో కూడిన నాణ్యమైన పరికరాలతోనే రక్తపోటు కొలుచుకోవాలి.

**ఉప్పు తగ్గించటం ముఖ్యం**

అధిక రక్తపోటు గలవారు రోజుకు 2.3 గ్రాముల వరకూ ఉప్పు (సోడియం) తీసుకోవచ్చని ఇప్పటివరకూ అనుకునేవారు. దీన్ని 1.5 గ్రాములకే పరిమితం చేయటం మంచిదని కొత్త మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి. ఉప్పు మరీ తక్కువైతే ఎలా? అనుకునేవారు కిడ్నీజబ్బులేవీ లేకపోతే పొటాషియం ఆధారిత సైంధవ లవణం వంటి ప్రత్యామ్నాయ ఉప్పులు వాడుకోవచ్చు. అలాగని వీటిని ఎక్కువగా తింటామంటే కుదరదు. పరిమితి తప్పనిసరి.

**కొన్ని పరీక్షలూ తప్పనిసరి**

అధిక రక్తపోటు గలవారంతా మూత్రంలో అల్బుమిన్, క్రియాటినైన్ నిష్పత్తి పరీక్ష చేయించుకోవాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని తెలుసుకోవటానికిది తోడ్పడుతుంది.

గురక (స్లీప్ అప్నియా) గలవారితో పాటు చాలామందికి రక్తంలో ఆల్డోస్టిరాన్, రెనిన్ నిష్పత్తి ముందస్తు పరీక్ష కూడా అవసరం. అడ్రినల్ గ్రంథులు మరింత అధికంగా ఆల్డోస్టిరాన్‌ను ఉత్పత్తి చేయటం (ఆల్డోస్టెరోనిజమ్) రక్తపోటు పెరగటానికి, పొటాషియం మోతాదులు తగ్గటానికి దారితీస్తుంది.

**మద్యం జోలికి వెళ్లొద్దు**

మద్యం విషయంలో కఠినంగా ఉండాలనేది మరో నియమం. దీని జోలికి వెళ్లపోవటమే ఉత్తమం. ఒకవేళ అలవాటుంటే మానెయ్యటం మంచిది. మానలేమని అనుకునేవారు పరిమితం చేసుకోవాలి.

**బరువు అదుపు ప్రత్యేకంగా**

రక్తపోటు అదుపులో బరువు నియంత్రణకూ కొత్త మార్గదర్శకాలు అధిక ప్రాధాన్యమిచ్చాయి. కేవలం 5% బరువు తగ్గినా రక్తపోటు 5 ఎంఎం హెచ్‌జీ తగ్గుతుండటం గమనార్హం. దీంతో గుండె, రక్తనాళాల మీద భారం తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రత్యేకించి మధుమేహం ఉన్నవారు బరువు తగ్గటం చాలా ముఖ్యమనీ మార్గదర్శకాలు చెబుతున్నాయి. బరువు తగ్గితే ఇన్సులిన్‌ను శరీరం బాగా వినియోగించుకుంటుంది. దీంతో గ్లూకోజు మోతాదులూ తగ్గుముఖం పడతాయి. మధుమేహంతో ముడిపడిన గుండె జబ్బుల వంటి దుష్ప్రభావాలూ తగ్గే అవకాశముంది. అందువల్ల వీళ్లు జీవనశైలి మార్పులతో పాటు జీఎల్‌పీ-1 రిసెప్టర్ అగోనిస్ట్ రకానికి చెందిన సెమాగ్లుటైడ్ వంటి మందులూ వాడుకోవాలని తొలిసారి రక్తపోటు నియంత్రణ మార్గదర్శకాల్లో చేర్చారు. జీవనశైలి పాత్ర కీలకం

అధిక రక్తపోటు నివారణ, నియంత్రణలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాత్ర చాలా కీలకమని కొత్త మార్గదర్శకాలు మరోసారి నొక్కి చెబుతున్నాయి. ఇదే తొలి చికిత్సనీ సూచిస్తున్నాయి. నిండు గింజ ధాన్యాలు.. పెద్దమొత్తంలో పండ్లు, కూరగాయలు.. పప్పులు, గింజపప్పులు, విత్తనాలు, శాకాహార ప్రొటీన్ (మాంసాహారులైతే చికెన్, చేపలు), వెన్న తీసిన పాలతో కూడిన సమగ్ర పోషకాహారం తీసుకోవాలి. రోజంతా తగినంత నీరు తాగాలి.

వారానికి కనీసం 75 నిమిషాలు కాస్త కఠినమైన వ్యాయామాలు చేయాలి.
సిగరెట్లు, చుట్టలు, బీడీలు, ఇ-సిగరెట్లు తాగొద్దు.
రాత్రిపూట 7-9 గంటల సేపు నిద్రించాలి.
శరీర ఎత్తు బరువు నిష్పత్తి (బీఎంఐ) 25 కన్నా మించనీయొద్దు.
రక్తంలో కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకోవాలి. మంచి కొలెస్ట్రాల్ పెంచుకోవాలి. చెడ్డ కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి.
గ్లూకోజు మోతాదులు నియంత్రణలో ఉంచుకోవాలి.
వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం, యోగా వంటి వాటితో మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి.

# ఈ ఐదు హ్యాబిట్స్ మీకు ఉంటే..

# మంచి ఆరోగ్యం సొంతం

### నిత్యం వ్యాయామాలు చేయాల్సిందే

### పోషకాహారం తీసుకోవాలి

### ప్రతి రోజూ 7-9 గంటల పాటు నాణ్యమైన నిద్ర

### ఒత్తిడి ఎక్కువ కాకుండా చర్యలు తీసుకోవాలి

ఆరోగ్యంగా ఉండాలని కోరుకోని వారు ఉండరు. కానీ, మిగతా విషయాల పట్ల ఉన్న శ్రద్ధ ఆరోగ్యం విషయంలో చూపించరు. దీంతో క్రమంగా ఆరోగ్యానికి నష్టం జరుగుతుంటుంది. నడి వయసుకే ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతుంటాయి. సాధారణంగా 60 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు రావడం సహజం. కానీ 30-40 ఏళ్లకే ఆరోగ్యం విషయంలో సమస్యలు రావడం అంటే కచ్చితంగా శ్రద్ధ తీసుకోవాల్సిందే. 30-40 ఏళ్లకే వృద్ధాప్యపు ఛాయలు రాకూడదని కోరుకుంటే, 50 ఏళ్లు దాటినా నడి వయసు వారి మాదిరే యవ్వనంగా కనిపించాలంటే అదేమీ పెద్ద కష్టమైన విషయం కాదు. కాకపోతే కొన్ని చర్యలను పాటించాల్సి ఉంటుంది. వృద్ధాప్యంలో కణాలు దెబ్బతినడం, క్షీణించడం మొదలవుతుంది. కణాల మధ్య మెరుగైన కమ్యూనికేషన్ ప్రక్రియ బలహీనపడుతుంది. కొన్ని చర్యల ద్వారా ఈ ప్రక్రియలను నిలువరించామంటే యవ్వనంగా ఉండొచ్చు.

రోజువారీ వ్యాయామాలు జీవన విధానంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం ఐదు రోజుల పాటు, రోజుకు 30-45 నిమిషాల పాటు చేయాల్సి ఉంటుంది. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, ఏరోబిక్ వ్యాయామాలు, జిమ్‌లో కసరత్తులు ఏవైనా కావచ్చు. ముఖ్యంగా గుండె బలపడడానికి వ్యాయామాలు ఉంటాయి. వాటిని కూడా చేయాలి.

ఆహారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏదో ఒకటి లేదంటే రుచికరమైనది తినేశామంటే కుదరదు. తీసుకునే ఆహారం ఏదైనా కానీ, అందులో పోషకాలు ఉండాలి. ముడి ధాన్యాలు, తృణ ధాన్యాలు, కూరగాయలు, ఆకుపచ్చని



కూరగాయలు తీసుకోవాలి. అదే సమయంలో చక్కెరలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, స్నాక్స్ తీసుకోకూడదు.

ఇక నాణ్యమైన నిద్ర చాలా అవసరం. రోజులో 7 నుంచి 9 గంటల వరకు నిద్ర పోవచ్చు. కాకపోతే ఈ నిద్ర కూడా కలత నిద్ర అవ్వకూడదు. అవాంతరాల్లేని నాణ్యమైన, గాఢనిద్ర అవ్వాలి. ఇందు కోసం నిద్రకు గంట ముందు నుంచి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను వినియోగించకూడదు. పడకగదిలో వెలుతురు లేకుండా చూసుకోవాలి. నిద్రకు, రాత్రి భోజనానికి మధ్య 2 గంటల విరామం ఉండాలి.

ఒత్తిడి లేకుండా చూసుకోవడం కూడా ఆరోగ్యం పరంగా అత్యంత అవసరం. ఒత్తిడి ఎక్కువైపోతే కణాలకు నష్టం జరుగుతుంది.

మధుమేహం, బీపీ, కేన్సర్, గుండె జబ్బుల వంటి సమస్యలు స్ట్రెస్ వల్ల వస్తాయని ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. ఆదుర్దాగా కాకుండా కాస్త నిదానంగా పనులు చేసుకోవడం, సమయానికి ముందుగానే బయల్దేరడం, మెడిటేషన్, యోగాసనాలు స్ట్రెస్ నుంచి విముక్తి కల్పిస్తాయి.

ఇక సామాజిక సంబంధాలు కూడా మన ఆరోగ్యం విషయంలో ప్రభావం చూపిస్తాయి. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగినంత సమయం గడపాలి.

# కిడ్నీల ఆరోగ్యానికి మంచి నీళ్ల సాయం... అంతా ఇంతా కాదు!

**జీవరాశి మనుగడకు కీలకంగా ఉన్న మంచినీరు**


**శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలంటున్న నిపుణులు**

**తగినంత నీరు తాగకపోతే యూరిక్ యాసిడ్ పేరుకుపోయే ప్రమాదం**

**కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి సమస్యలకు ప్రధాన కారణం యూరిక్ యాసిడ్**

భూమిపై జీవానికి ప్రాణాధారం నీరు. మనిషి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర నీటిదే. ముఖ్యంగా కిడ్నీల పనితీరుకు తోడ్పాటు అందిస్తూ మంచి నీరు అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే, నీళ్లు కిడ్నీల ఆరోగ్యాన్ని ఎలా కాపాడతాయో చూద్దాం!

మానవ దేహంలోని వ్యర్థాలు మలమూత్రాల రూపంలో విసర్జితమవుతాయని తెలిసిందే. మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ వంటి ఘాటైన పదార్థాలు బయటికి పోతాయి.



కొన్నిరకాల పదార్థాలు తిన్నప్పుడు, కూల్ డ్రింక్స్, మద్యం సేవించినప్పుడు శరీరంలో యూరిక్ యాసిడ్ అధిక మొత్తంలో పేరుకుపోతుంది. దీన్ని బయటికి పంపించే పని కిడ్నీలదే.

అయితే నీరు తక్కువగా తాగడం వల్ల శరీరంలో పెరిగిపోయిన యూరిక్ యాసిడ్ నిల్వలను కిడ్నీలు పూర్తిగా విసర్జించలేవు. దాంతో కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి కీళ్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇలాంటి సమస్యలతో వైద్యుల వద్దకు వెళితే, వారు వీలైనంత అధికంగా మంచినీళ్లు తాగమనే చెబుతారు. మంచినీళ్లు తాగడం వల్ల రక్తంలోని యూరిక్ యాసిడ్ పల్చబడుతుంది. అప్పుడది కిడ్నీల ద్వారా వడపోతలకు గురై వ్యర్థాలు మూత్రం ద్వారా వెలుపలికి వచ్చేస్తాయి. నీళ్లు సరిగా తాగకపోతే, మూత్రం మరింత గాఢతను సంతరించుకుంటుంది . కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను వడపోయడంలో సమర్థవంతంగా పనిచేయలేవు. అలాంటప్పుడు యూరిక్ యాసిడ్ శరీరంలో అధిక మొత్తంలో పోగుపడుతుంది. అది ఘనీభవించి రాళ్లుగా మారుతుంది. ఇతర అనారోగ్య సమస్యలు కూడా మొదలవుతాయి.

శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉత్పత్తికావడానికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒబేసిటీతో బాధపడుతున్న వారిలో యూరిక్ యాసిడ్ స్థాయులు అధికంగా ఉంటాయని తెలిపారు. మంచినీళ్లు ఎక్కువగా తాగకపోవడం వల్ల ఆరోగ్యకరమైన శరీర బరువును కొనసాగించలేరని, ఇలాంటివాళ్లు బరువు పెరగడమో, ఊబకాయులుగా మారడమో జరుగుతుందని, దాంతో యూరిక్ యాసిడ్ తో కలిగే సమస్యల బారినపడుతుంటారని నిపుణులు వివరించారు. లేకపోతే కిడ్నీలపై విపరీతమైన భారం పడుతుందని, క్రమంగా ఇది కిడ్నీల వైఫల్యానికి దారితీస్తుందని వివరించారు. ఇలాంటి సమస్యల బారినపడకూడదనుకుంటే అందుకు నీళ్లే ఔషధం అని స్పష్టం చేశారు. నీళ్లు కిడ్నీల పనితీరునే కాకుండా, విషపదార్థాల ఏరివేతలో సహాయపడే కాలేయానికి తోడ్పాటునందిస్తాయని తెలిపారు. శరీరంలో హానికర పదార్థాల వడపోతకు సహకరించే ఏ అవయవానికైనా మంచి నీళ్లే మంచి మిత్రుడు అనొచ్చని పేర్కొన్నారు.

# అదే మొదటి ప్రియారిటీ!

ఇలియానా ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్. తెలుగులోని స్టార్ హీరోలందరితో వరుస పెట్టి నటించిన ఇలియానా ఎంత స్లిమ్ గా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇలియానా యాక్టింగ్ కంటే ఆమె నడుముకే ఎక్కువ ఫ్యాన్స్ ఉండేవారు. అంత క్రేజ్ ఉంది ఆమె నడుముకి. అలాంటి ఇలియానాలో పెళ్లి తర్వాత చాలా మార్పులొచ్చాయి. అప్పటివరకు నాజూగ్గా కనిపించిన ఇలియానా బొద్దుగా కనిపించడం చూసి అందరూ షాకయ్యారు.



**పెళ్లికి ముందే బిడ్డకు జన్మనిచ్చిన ఇలియానా**

లావుగా మారాక సినిమాలకు బై బై చెప్పిన ఆమె, ఫ్యాన్స్ కు షాకుల మీద షాకులిచ్చారు. పెళ్లికి ముందే ఓ బిడ్డకు జన్మనిచ్చి మొదటిసారి షాకిచ్చిన ఇల్లూ బేబీ, ఆ తర్వాత తన భర్తను పరిచయం చేశారు. పెళ్లి ఎప్పుడు ఎలా జరిగిందనేది చెప్పకుండా రెండోసారి తల్లి కాబోతున్నట్టు అనౌన్స్ చేసి మరో షాకిచ్చారు. మొత్తానికి ఇలియానా ప్రస్తుతం భర్త, ఇద్దరు పిల్లలతో లైఫ్ లో చాలా హ్యాపీగా ఉన్నారు.

**రీఎంట్రీపై ఇలియానా కామెంట్స్**

రీసెంట్ గా ఓ లైవ్ సెషన్ లో పాల్గొన్న ఇలియానా తన పర్సనల్ లైఫ్, కెరీర్ తో పాటూ తన రీఎంట్రీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికి తన టైమ్ మొత్తాన్నీ ఇద్దరు పిల్లలకే కేటాయిస్తున్నానని, సినిమాల్లోకి తిరిగి రావాలని చాలా స్ట్రాంగ్ గా కోరుకుంటున్నానని, కెమెరా ముందు యాక్ట్ చేయడం, అద్భుతమైన వ్యక్తులతో కలిసి వర్క్ చేయడాన్ని మిస్ అవుతున్నానని, ఫ్యాన్స్ తనను మిస్ అవుతున్నారనే విషయం కూడా తనకు తెలుసని చెప్పారు. యాక్టింగ్ అంటే తనకెంతో ఇష్టమని, కానీ ప్రస్తుతానికి తన పిల్లలే ప్రపంచమని, వారి ఆలనాపాలనా చూడటమే తన ఫస్ట్ ప్రియారిటీ అని, అందుకే యాక్టింగ్ కు రెస్ట్ ఇచ్చానని చెప్పారు. కొద్ది రోజులాగి మళ్లీ ఇండస్ట్రీలోకి వస్తానని, రీఎంట్రీ ఇచ్చేముందు మెంటల్ గానే కాకుండా ఫిజికల్ గా కూడా తాను రెడీ అవాలని, అలా సిద్ధమవడానికి కొంత టైమ్ పడుతుందని, ఏ పని చేసినా దానికి పూర్తి న్యాయం చేయాలనుకునే టైపుని నేను అంటూ ఇలియానా చెప్పుకొచ్చారు. అయితే కాస్త లేటైనా మళ్లీ రీఎంట్రీ ఇస్తానని చెప్పడంతో ఇలియానా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తుండగా, ఇల్లూ బేబీ వెండితెరపై మళ్లీ ఎప్పుడు సందడి చేస్తారా అని వెయిట్ చేస్తున్నారు.

**అందుకే యాక్టింగ్ కు రెస్ట్ ఇచ్చా**

**సోనమ్ బజ్వా దీవెనలలో నివసిస్తున్నారు**



**పూనమ్ బజ్వా ఫ్యాషన్‌కి నిప్పు పెడుతోంది**





# నటవారసుడంటే పడి చస్తున్న లారిస్సా బోనెస్సి

కింగ్ ఖాన్ షారూఖ్ వారసుడు ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన 'ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్' ప్రోమో ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ప్రోమోలో దర్శకుడిగా ఆర్యన్ ఖాన్ ప్రతిభను చూపాడని ఇండస్ట్రీ వర్గాలు ప్రశంసించాయి. ముఖ్యంగా టీజర్ విడుదలైన తర్వాత, కరణ్ జోహార్ - అనన్య పాండే సహా పలువురు సినీ ప్రముఖులు ఆర్యన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. వెబ్ సిరీస్ రాక కోసం ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నామని ప్రకటించారు. అయితే ఇండస్ట్రీ వర్గాల నుంచి ప్రశంసల సంగతి అటుంచితే, ఆర్యన్ జీవితంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి లారిస్సా బోనెస్సీ ప్రశంస గురించే ప్రపంచం ఎక్కువగా పట్టించుకుంటోంది. ఆర్యన్ విదేశీ బ్యూటీ లారిస్సాతో డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు చాలా కాలంగా ఉన్నాయి. బ్రెజిలియన్ బ్యూటీ ఆర్యన్ తో సాన్నిహిత్యాన్ని ఎక్కువగా కోరుకుంటోంది. అందుకే ఇప్పుడు లారిస్సా పొగడ్త మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది.

ఇంతకీ లారిస్సా ఏమని పొగిడేసింది? అంటే... టీజర్ యూట్యూబ్ లో విడుదల కాగానే... "అన్‌స్టాపబుల్.., సాటిలేనిది.. నిజంగా ప్రపంచంలో ఒ1! గర్వించదగిన ప్రయత్నం.. తక్కువ అంచనాతో ఎక్కువగా రీచ్ అవుతుంది!" అంటూ వ్యాఖ్యను జోడించింది. ఆర్యన్ విషయంలో లారిస్సా మరీ ఇంతగా ఎందుకు ఎమోషనల్ అవుతోంది? అనేది అందరిలో సందిగ్ధతను నింపుతోంది. అసలింతకీ ఆర్యన్ తో లారిస్సా బాండింగ్ ఎలాంటిది? అనేది స్పష్టం కావాల్సి ఉందని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు.లారిస్సా బోనెసి ఎవరు? అంటే.. ప్రముఖ నటి కం మోడల్. 1990 మార్చి 28న బ్రెజిల్‌లో జన్మించిన ఈ బ్యూటీ బాలీవుడ్, టాలీవుడ్ కి సుపరిచితురాలు. రాజ్ అండ్ డి.కె 2013 యాక్షన్ కామెడీ 'గో గోవా గాన్'లో కనిపించింది. టాలీవుడ్ లో సాయి ధరమ్ తేజ్ యాక్షన్-కామెడీ తిక్కలో కథానాయికగా ఆడిపాడింది. ఇవేగాక కొన్ని సౌత్ సినిమాల్లోను నటించింది. ఓలే, లాంకోమ్, లెవిస్ వంటి కొన్ని టాప్ బ్రాండ్స్ ప్రకటనల ప్రచారాలలో కూడా భాగమైంది.